RNI No: APTEL /25/A2860

సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 71 | పేజీలు : 4 | శనివారం 12 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



25,000 క్యాబ్ డ్రైవర్ల సమ్మె

శంషాబాద్‌లో ప్రయాణికులకు ఇబ్బందులు

శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో నిలిచిపోయిన క్యాబ్ సేవలు

సమ్మె బాట పట్టిన సుమారు 25,000 మంది డ్రైవర్లు

ప్రభుత్వ జీవో 46 అమలు చేయాలని ప్రధాన డిమాండ్

ఓలా, ఉబెర్, రాపిడో ఎయిర్‌పోర్ట్ రైడ్స్‌ను బహిష్కరించిన యూనియన్

ధరణి పేరుతో బీఆర్ఎస్ భూదందా



- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- బీఆర్ఎస్ హయాంలో ధరణి పేరుతో లక్షల ఎకరాల అక్రమాలు
- ధరణి తప్పిదాలతో వందల మంది రైతుల ఆత్మహత్యలు
- దివాలా తీసిన విదేశీ కంపెనీకి ధరణి నిర్వహణ బాధ్యతలు
- బండారం బయటపడుతుందనే బీఆర్ఎస్ నేతలు పారిపోతున్నారు
- పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబమే బాగుపడింది
- అసెంబ్లీలో మంత్రి తీవ్ర ఆగ్రహం

హైదరాబాద్

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని లక్షలాది ఎకరాల భూములను ఆక్రమించిందని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. శనివారం శాసనసభలో 22-ఏ నిషేధిత భూములపై జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజల ఆస్తులకు పూర్తిస్థాయిలో రక్షణ కల్పించడమే తమ ప్రభుత్వ రెవెన్యూ సంస్కరణల ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ రెవెన్యూ శాఖను తన వద్దే - మిగతా3లో



అమరావతి క్వాంటం బయో వ్యాలీకి కేంద్ర సాయం

- చంద్రబాబు పాలనలో ఏపీ సురక్షితంగా ఉంటుంది: నడ్డా
- చంద్రబాబుతో కలిసి క్రిటికల్ కేర్ బ్లాకులు, ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లేబొరేటీలను ప్రారంభించిన నడ్డా
- సంజీవని పథకాన్ని జాతీయ స్థాయిలో అమలు చేసే దిశగా ఆలోచిస్తామని వెల్లడి
- విజన్, నిబద్ధత కలిగిన నాయకుడు చంద్రబాబని ప్రశంస

డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

- సీఎం చంద్రబాబుతో కేంద్ర మంత్రి జేపీ నడ్డా మర్యాదపూర్వక భేటీ
- సీఎం చంద్రబాబుతో కేంద్ర మంత్రి జేపీ నడ్డా సమావేశం
- ఉండవల్లిలోని సీఎం నివాసంలో జరిగిన భేటీ
- మర్యాదపూర్వకంగానే సమావేశమైన ఇరువురు నేతలు
- పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం ఏపీకి వచ్చిన నడ్డా



అమరావతి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. శనివారం ఉదయం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. రాష్ట్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు అమరావతికి విచ్చేసిన కేంద్ర మంత్రి నడ్డాను సీఎం చంద్రబాబు తన నివాసానికి ఆహ్వానించారు. సీఎం నివాసానికి చేరుకున్న జేపీ నడ్డాకు చంద్రబాబు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ఇరువురు నేతలు కొద్దిసేపు ముచ్చటించారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై సాధారణంగా చర్చించుకున్నట్లు తెలుస్తోంది. అయితే, ఇది పూర్తిగా మర్యాదపూర్వక సమావేశమేనని అధికార వర్గాలు స్పష్టం చేశాయి. - మిగతా3లో



ఉగ్రవాదంపై కఠిన నిర్ణయం

- న్యూఢిల్లీ డిక్లరేషన్.. ఐరాస నుంచి గాజా వరకు.. బ్రిక్స్ కీలక తీర్మానాలు ఇవే!
- ఐరాస భద్రతామండలి, ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్ సంస్కరణలకు మద్దతు
- ఏకపక్ష ఆంక్షలు, సుంకాలు, రక్షణాత్మక వాణిజ్య విధానాలకు వ్యతిరేకత
- గాజాలో కాల్పుల విరమణ, మానవతా సాయం కొనసాగాలని డిమాండ్
- జమ్మూకశ్మీర్ ఉగ్రదాడిని ఖండిస్తూ ఉగ్రవాదంపై జీరో టాలరెన్స్ విధానం
- ఉగ్ర నిధులు, సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణాను అడ్డుకోవడంలో సహకారానికి పిలుపు



తెలంగాణలో ఆగని వానలు

- మరో వారం పాటు వర్ష సూచన
- తెలంగాణలో మరో వారం పాటు వర్షాలు కొనసాగింపు
- రానున్న 24 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్ష సూచన
- ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాల్లో కుండపోత వానల అంచనా
- సీజనల్ వ్యాధులపై ప్రజారోగ్య శాఖ ప్రత్యేక హెచ్చరికలు జారీ
- హైదరాబాద్‌లోనూ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం

వినాయక మండపాలకు ఉచిత విద్యుత్



- గణేశ్ ఉత్సవాలపై సమీక్ష నిర్వహించిన రేవంత్ రెడ్డి
- మండపాల నిర్వహకులు పోలీస్ స్టేషన్లలో సమాచారం ఇవ్వాలని సూచన
- నిమజ్జనాలు చేసే చెరువుల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశం
- "స్థానిక పోలీస్ స్టేషన్లలో మండపాల సమాచారం ఇవ్వండి
- దానివల్ల ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూసుకోవడమే కాకుండా, మన భద్రతను పోలీసులు మరింత కట్టుదిట్టం చేయడానికి వీలవుతుంది"

హైదరాబాద్

వినాయక చవితి ఉత్సవాలను ఎక్కడా చిన్నపాటి అవాంఛనీయ సంఘటనకూ తావులేకుండా, వైభవంగా నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది. పండుగ వేళ భక్తులకు, మండప నిర్వాహకులకు ఎదురయ్యే క్షేత్రస్థాయి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి స్వయంగా రంగంలోకి దిగారు. ఉత్సవ కమిటీలు, ప్రజాప్రతినిధులు, పోలీసు, మున్సిపల్ ఉన్నతాధికారులతో సచివాలయంలో ప్రత్యేకంగా భేటీ అయిన ఆయన... పండుగ నిర్వహణపై సమగ్ర సమీక్ష జరిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన తెలంగాణలోనే గణేశ్ మండపాలకు రూపాయి ఖర్చు లేకుండా ఉచిత విద్యుత్ అందిస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. నిర్వాహకులు అధికారులకు ముందస్తుగా దరఖాస్తు చేసుకుని ఈ ఉచిత విద్యుత్ సదుపాయాన్ని పొందొచ్చని సూచించారు. "స్థానిక పోలీస్ స్టేషన్లలో మండపాల సమాచారం ఇవ్వండి. దానివల్ల ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూసుకోవడమే కాకుండా, మన భద్రతను పోలీసులు మరింత కట్టుదిట్టం చేయడానికి వీలవుతుంది" అని ఆయన స్పష్టం చేశారు. చెరువుల వద్ద నిమజ్జన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేస్తూ... "మనం అభివృద్ధి చేస్తున్న చెరువుల వద్ద బతుకమ్మ ఉత్సవాలకు ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నామో, గణేశ్ నిమజ్జనాలకు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. పెద్ద క్రేన్లు పెట్టేందుకు వీలుగా చెరువు గట్లు, పరిసరాలను సిద్ధం చేయాలి" - మిగతా3లో

దేశంలోనే తొలిసారిగా బీసీ రక్షణ చట్టం తీసుకొస్తున్నాం

- బీసీ రక్షణ చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్న సవిత
- బీసీలకు ఆర్థిక, రాజకీయ, సామాజిక గుర్తింపు చంద్రబాబుతోనే సాధ్యమని వ్యాఖ్య
- జగన్ ప్రభుత్వం బీసీలకు ద్రోహం చేసిందని విమర్శ



అమరావతి

బీసీల ఆత్మగౌరవ జీవనమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మంత్రి సవిత స్పష్టం చేశారు. విజయవాడ సమీపంలోన ఉన్న గొల్లపూడి బీసీ భవన్‌లో నిర్వహించిన 'బీసీ రక్షణ చట్టం' అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బీసీలకు ఆర్థిక, రాజకీయ, సామాజిక గుర్తింపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోనే సాధ్యపడుతుందని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో మంత్రి నారా లోకేశ్ ఇచ్చిన హామీ మేరకు దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో 'బీసీ రక్షణ చట్టం' తీసుకొస్తున్నామని మంత్రి వెల్లడించారు. బీసీలను కులం లేదా వృత్తుల పేరుతో దూషించినా, సంఘ బహిష్కరణకు గురిచేసినా కఠిన శిక్షలు పడేలా జిల్లాల్లో ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేసి, 2 నెలల్లోనే విచారణ పూర్తిచేసేలా పక్కా నిబంధనలు రూపొందించామని స్పష్టం - మిగతా3లో



అరుదైన నాణెం..

- వేలంలో కోట్లు పలికిన 130 ఏళ్ల నాటి నాణెం
- 1894-ఎస్ బార్బర్ డైమ్ వేలంలో రూ.10 కోట్లకు పైగా ధర

రూ.253 కోట్లతో అమరావతిలో దేశంలోనే అతిపెద్ద ఫోరెన్సిక్ ల్యాబ్

- నేర పరిశోధనకు ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబోరేటరీలు వెన్నెముక లాంటివన్న డీజీపీ హరీశ్ గుప్తా
- పలు కేంద్రాల్లో ల్యాబ్‌లను ఆధునీకరిస్తున్నామని వెల్లడి
- కీలకమైన కేసుల్లో 13 గంటల్లోనే నివేదికలు అందిస్తున్నామన్న డీజీపీ



సీమ వార్త సాయంకాలం

శనివారం 12 సెప్టెంబర్ 2026

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

మండల వైద్యాధికారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



మలసముద్రం సచివాలయ... ఆశ వర్కర్ పోస్టుకు నోటిఫికేషన్.

గోరంట్ల సెప్టెంబర్ 12 సీమ వార్త సాయంత్రం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రము కొండాపురం, పరిధిలో గల మల సముద్రం స్వర్ణ గ్రామం నందు గల మలసముద్రం గ్రామంలో ఖాళీగా ఉన్న ఆశా కార్యకర్త - మిగతా3లో

అభివృద్ధే మంత్రం... ఇదే బాబు తంత్రం!



....4కోట్ల 23 లక్షల రూపాయలతో తారు రోడ్డు కు భూమి పూజ.

ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా పనులు ప్రారంభం.





గుంతకల్లు సెప్టెంబర్ 12 సీమ వార్త సాయంత్రం.

గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ మరియు ఎమ్మెల్యే సోదరుడు గుంతకల్ మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా గుంతకల్లు అల్లూరు నుండి బంటనహాల్ వరకు 4 కోట్ల 23 లక్షల రూపాయలతో బీటి - మిగతా3లో

మట్టి వినాయకున్నే పూజించాలి..!!

....పర్యావరణాన్ని పరిరక్షించాలి : జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్.





అనంతపురం, సెప్టెంబర్ 12 సీమ వార్త సాయంత్రం.

వినాయక చతుర్థి సందర్భంగా మట్టి వినాయకుడిని పూజించాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ పేర్కొన్నారు. శనివారం అనంతపురం నగరంలోని రాజేంద్ర మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన వినాయక చతుర్థి సందర్భంగా మట్టి విగ్రహాల స్టాల్ ప్రారంభోత్సవంలో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక చవితి విశిష్టతను కాపాడేందుకు అందరూ సమష్టిగా కృషి చేయాలన్నారు. సహజ రంగులతో చేసిన మట్టి ప్రతిమలతో పర్యావరణ అనుకూల వినాయక చవితిని జరుపుకోవాలన్నారు. వినాయక చవితి పండుగను సుస్థిరంగా మరియు పర్యావరణానికి అనుకూలంగా జరుపుకోవాలని, చెరువులు మరియు జల వనరులకు నష్టం కలిగించే వ్యర్థ పదార్థాల వినియోగం తగ్గిద్దాం లేదా పూర్తిగా మానేయాలన్నారు. మట్టితో చేసిన ప్రతిమలను వాడాలని, విగ్రహాల తయారీకి సహజసిద్ధమైన రంగులను ప్రకృతిలో లభ్యమయ్యే పత్తి, నారా వంటి పదార్థాలను వినియోగించాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వాడకం నిషేధించబడిందని మరియు పిఓపిలో హానికరమైన

గొంతు ఎండకుండా... జనానికి "జలం" ఇవ్వాలి..!!

.....తాగునీటికి ఎక్కడా సమస్య రానివ్వద్దు.. ముందస్తు ప్రణాళికలు ఉండాలి

....అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం

....ఎంపీడీఓలు, ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులతో సమీక్ష

....జల్ జీవన్ మిషన్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్న సునీత

....రాబోయే రోజుల్లో పరిస్థితులు దృష్టించుకోవాలని సూచన



అనంతపురం సెప్టెంబర్ 12 సీమ వార్త సాయంత్రం.


రాప్తాడు నియోజకవర్గంలోని 6 మండలాల్లో ఎక్కడా తాగునీటి సమస్య రానివ్వద్దని.. అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె ఎంపీడీఓలు, డిప్యూటీ ఎంపీడీవోలు, ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా ఎల్-నినో సమస్య ఉన్న నేపథ్యంలో గ్రామాల్లో ప్రస్తుతం ఉన్న తాగునీటి వనరులు, అలాగే ఎక్కడెక్కడ సమస్య ఉందన్నది తెలుసుకున్నారు. ఇప్పటికే తన దృష్టికి వచ్చిన ప్రాంతాల గురించి చర్చించారు. అనంతపురం రూరల్ మండలంలోని కక్కలపల్లి కాలనీ, పాపంపేట, ఆత్మకూరు మండలంలోని ఆత్మకూరు, పంపనూర్ తండా, ఇంకా రామగిరి, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి, రాప్తాడు మండలాలలోని గ్రామాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి చర్చించారు. బోర్లలో నీటి మట్టం తగ్గినప్పుడు పైపులు అదనంగా దించడం, మోటార్స్ వెంటనే రిపేర్ చేయడం వంటి వాటిపై దృష్టి సారించాలన్నారు. అనంతపురం రూరల్ మండలంలో ప్రస్తుతం జలజీవన్ మిషన్ పనులు త్వరగా పూర్తిచేస్తే రెండు నెలల్లో నీరు ఇవ్వగలుగుతామన్నారు. అక్కంపల్లి దగ్గర బోర్లను రన్ చేస్తే కక్కలపల్లి, పాపంపేటకు ఇవే నీరు సరఫరా చేయవచ్చన్నారు. ఇప్పటికే జలజీవన్ మిషన్ కింద 8 ట్యాంకులు కట్టి వాటి ద్వారా ఎస్కేయూ వరకు నీరు ఇస్తున్నామన్నారు. నరసనాయనకుంట, ఎం.బి.పల్లి, సజ్జల కాలువ ప్రాంతాల్లో పెండింగ్లో ఉన్న నీటి సమస్యను తీర్చినట్టు చెప్పారు. చియ్యేడు ఎస్సీ కాలనీ, అక్కంపల్లి, సుభాష్ కాలనీల్లో నీటి సమస్యను పరిష్కరించాలన్నారు. రాప్తాడు మండలం పాలబావి మినహా ఇంకా ఏ గ్రామాల్లోనూ నీటి సమస్య లేదని.. కాకపోతే భూగర్భ జలాలు తగ్గుముఖం పడితే.. రానున్న రోజుల్లో నీటి సమస్య వచ్చే అవకాశం ఉందన్నారు. కావున సర్వేస్ వాటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. చెన్నేకొత్తపల్లి మండలం పల్లెన్నగారిపల్లి, ప్రసన్నాయపేట డిపినింగ్ చేయాల్సి ఉందన్నారు. ఒంటికొండ, హరియాన్ చెరువు, న్యామద్దెల, ప్యాదిండి, సికేపల్లి, పల్లెన్నగారిపల్లిలో నీటి సరఫరా - మిగతా3లో

మున్సిపల్... ఎన్నికల్లో సత్తా చాటుదాం

....ప్రతి వార్డులో తెదేపా జెండా ఎగరాలి

.....పరిటాల శ్రీరామ్ నాయకత్వంలో ధర్మవరం పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందాం

....పట్టణ 10వ కస్టర్ సమావేశంలో తెదేపా నేతలు



ధర్మవరం సెప్టెంబర్ 12 సీమ వార్త సాయంత్రం.

మున్సిపల్ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రతి వార్డులో తెదేపా జెండా ఎగరాలని తెలుగుదేశం పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు గౌరవనీయులు ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ సూచనలను అనుసరించి ధర్మవరం పట్టణం పదవ కస్టర్ సమావేశం ఎర్రగుంట సర్కిల్లో గల తెదేపా కార్యాలయంలో నిర్వహించారు. నూతనంగా పదవ క్లస్టర్ క్రింద వచ్చే వార్డులు అయిన 15,21,22,23,26,27, 29,30,31,32 వార్డు నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ సీడ్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు గారి నాయకత్వంలో యువ నాయకుడు నారా లోకేష్ గారి ఆధ్వర్యంలో అదేవిధంగా ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ గారి యువ నాయకత్వంలో వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో విజయధంకా మోగించాలని,గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేసే ప్రతి వార్డులను తెదేపా జెండా ఎగురవేయాలని,ఏ ఒక్కరూ భేషజాలాల కు వెళ్లకుండా ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని సూచించారు.పట్టణ తెదేపా అధ్యక్షుడు పరిసే సుధాకర్ మాట్లాడుతూ,ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతి ఓటర్లకు వివరించి మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు.అదే విధంగా క్లస్టర్ కన్వీనర్ పురుషోత్తం గౌడ్ కో కన్వీనర్ మాధవరెడ్డి లు మాట్లాడుతూ ప్రతి వార్డులో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలతో మమేకమై వార్డులో సమస్యలను గుర్తించి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని, వార్డులలో కౌన్సిలర్ గా పోటీ చేసే అభ్యర్థిత్వాన్ని పరిటాల శ్రీరామ్ గారు ఎంపిక చేస్తారని, ఎన్డీఏ - మిగతా3లో

సీమ వార్త సాయంకాలం
శనివారం 12
సెప్టెంబర్ 2026

రైల్వే సమస్యలపై... ఎంపీ అంబిక చర్చ.

....గుంతకల్లు డిఆర్ఎం కార్యాలయంలో రైల్వే అధికారులతో సమావేశం.



అనంతపురం, సెప్టెంబర్ 12 సీమ వార్త సాయంత్రం. అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణంలోని డిఆర్ఎం కార్యాలయంలో శనివారం గుంతకల్లు రైల్వే డివిజన్ డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తాని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు.గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని పలు రైల్వే సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే పలుమార్లు కేంద్ర మంత్రివర్యులకు వినతిపత్రాలు సమర్పించిన విషయాన్ని డిఆర్ఎం దృష్టికి ఎంపీ తీసుకెళ్లారు. ఈ సమస్యలపై రైల్వే ఉన్నతాధికారులతో జరిగే సమావేశాల్లో మరోసారి ప్రత్యేకంగా ప్రస్తావించి, పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని డిఆర్ఎంని ఎంపీ కోరారు

పులేరు విగ్రహానికి... "లక్కీ"చందా.



గోరంట్ల సెప్టెంబర్ 12 సీమ వార్త సాయంత్రం. పవిత్రమైన వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మండలంలోని పూలేరు పంచాయతీ కేంద్రంలో గ్రామస్తులు ఏర్పాటు చేస్తున్న వినాయక విగ్రహ ఏర్పాటుకై తన వంతు బాధ్యతగా మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా శనివారం గ్రామంలో విగ్రహ ఏర్పాటు నిర్వాహకులకు బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ రూ, 5,216 నగదు విరాళంగా అందజేసి తన మనవత్వాన్ని తనలోని దైవభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, పొగాకు హరి, టైలర్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

బ్యాట్ తో చెలరేగిన బురాన్ దిన్ - ప్రాబబుల్స్ లో భారీ శతకం



తాడిపత్రి, సెప్టెంబర్ 12 సాయంత్రం: తాడిపత్రి యువ క్రికెటర్ బురాన్ దిన్ మరోసారి బ్యాట్ తో సత్తా చాటాడు. జిల్లా కేంద్రంలోని ఆర్డీటీ గ్రౌండ్ లో జరుగుతున్న అండర్-14 ప్రాబబుల్స్ పోటీల్లో ఓపెనర్ గా బరిలోకి దిగిన బురాన్ దిన్ ఏకంగా 133 పరుగుల భారీ శతకం బాది సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. తన ఇన్నింగ్స్ లో ఏకంగా 21 ఫోర్లు బాది స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. ఆరంభంలో ఆచితూచి ఆడిన బురాన్ దిన్.. క్రీజులో కుదురుకున్న తర్వాత బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కోచ్ అబ్దుల్ వద్ద శిక్షణ పొందుతున్న బురాన్ దిన్ కు చిన్న వయస్సు నుంచే క్రికెట్ పై మంచి పట్టు ఉంది. గతంలో అండర్-12 విభాగంలో అద్భుతంగా రాణించి జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. అనంతపురం ప్రీమియర్ లీగ్ లోనూ సెంచరీలతో సత్తా చాటాడు. తాజా శతకంతో జిల్లా, రాష్ట్ర స్థాయిలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని క్రీడాభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

కొత్త పెన్షన్లు ధరకాస్తు కు గడువు పెంచండి..

సర్వర్ సమస్య, మూడు రోజులు పండుగ సెలవులు,

....గ్రామస్తాయిలో కరెంట్ సమస్య తో ముందుకు సాగని వైనము.

, సచివాలయం దగ్గర కొత్త పెన్షన్ దారులు పడిగాపులు...



రొద్దం సెప్టెంబర్ 12(సీమవార్త) సాయంత్రం. రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పెన్షన్ల ప్రక్రియ వేగవంతంగా ముందుకు సాగలేదు అని మండల వ్యాప్తంగా తెలుస్తున్నది. గ్రామస్తాయిలో ఉన్న సచివాలయాల్లో సర్వర్ సమస్య, మూడు రోజులు వరుసగా పండుగ సెలవులు, వీటికి తోడుగా కరెంట్ సమస్య ఇలాంటి సమస్యలతో కొత్త పెన్షన్లు దారులు సచివాలయాలు దగ్గర, మీసేవల దగ్గర పాడిగాపులు కాస్తున్నారు. గడువు సమస్య సమీపిస్తున్నా కొద్ది వృద్దులు, వికలాంగులు, ఇలాంటి తదితరులు తీవ్ర ఇబ్బందులు ఎదురకొంటున్నారని గడువు పెంచితే ప్రతి ఒక్కరికి న్యాయము జరుగుతుంది పలువురు బావిస్తున్నారు. సంబంధించిన అధికారులు, పై అధికారులకు తెలియ జేసీ కొత్త పెన్షన్లు నమోదు చేసుకునేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

మండల వైద్యాధికారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం-

-మొదటిపేజీ తరువాయి

నియామకం కొరకు అర్హులైన మహిళ లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని డాక్టర్ సాయి సునీత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల పోస్ట్ భర్తీ కోసం 12. వ తేదీన పత్రిక ప్రకటన ఇవ్వడం జరిగినది. అదే గ్రామంలో నివాసం ఉన్న అర్హులైన మహిళా అభ్యర్థులు నుండి 15.9.2026 నుండి 19.9.2026 లోగా దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతున్నది.దరఖాస్తు చేయదలచిన అభ్యర్థులు తమ దరఖాస్తులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొండాపురం వైద్యాధికారికి అందచేయవలెను.ఆశా కార్యకర్తల నియామకం గ్రామీణ ప్రాంతాల్లో అయితే, గ్రామ ఆరోగ్య, పారిశుద్ధ్య మరియు పోషకాహార కమిటీ ద్వారా ఆమోదం పొందిన ప్రతిభగల ముగ్గురు(3) అభ్యర్థుల దరఖాస్తులను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం (పుట్టపర్తి) కు పంపడం జరుగుతుంది. అందులో " డిస్ట్రిక్ట్ హెల్త్ సొసైటీ" వారి ద్వారా ఒక పోస్ట్ కు ఒక ఆశా కార్యకర్తను సెలెక్ట్ చేయబడుతుంది అని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్. పై రోజా బేగం తెలియచేయడం జరిగింది.

బెస్ట్ యూనివర్సిటీలో...

5 రోజుల వ్యవస్థాపకత కార్యక్రమాలు ముగింపు.




గోరంట్ల సెప్టెంబర్ 12 సీమ వార్త సాయంత్రం. జిల్లా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ, ఐదు రోజుల వ్యవస్థాపకత మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాన్ని నేడు జరిగిన ముగింపు సమావేశంతో విజయవంతంగా ముగించింది. ఆవిష్కరణ మరియు వ్యవస్థాపక నైపుణ్యాలను ప్రోత్సహించే లక్ష్యంతో నిపుణుల సమావేశాలు, ఇంటరాక్టివ్ కార్యకలాపాలు మరియు ఐడియా-పిచింగ్ సెషన్‌లతో కూడిన ఈ కార్యక్రమంలో సుమారు 220 మంది వ్యవసాయ విద్యార్థులు పాల్గొన్నారు. పాల్గొన్న విద్యార్థులందరికీ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. అడ్మినిస్ట్రేటివ్ అసోసియేట్ అయిన శ్రీ రమేష్ నాయక్, మార్కెటింగ్ వ్యూహాలు, బ్రాండింగ్, ప్రమోషన్, దిగుమతి-ఎగుమతి మరియు కస్టమర్ రిలేషన్‌షిప్ మేనేజ్‌మెంట్ అంశాలపై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇంక్యుబేషన్ అసోసియేట్ అయిన డాక్టర్ సమీరా భాను స్పెషల్ ఆఫీసర్ అయిన శ్రీ మహమ్మద్ ఇషానుల్లా కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతో సంభాషించారు.డీన్ -- అకడమిక్స్ అయిన డాక్టర్ రామ్‌గోపాల్ మోపురి ముగింపు ప్రసంగం చేస్తూ, వినూత్న ఆలోచనలను స్థిరమైన వ్యవస్థాపక సంస్థలుగా మార్చడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. కాసర్ డీన్ అయిన డాక్టర్ వందన వందనసమర్పణ చేశారు.వైస్ ఛాన్సలర్ డాక్టర్ నాగజ్యోతి, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు నిర్వాహక బృందాన్ని అభినందించారు. ఛైర్మన్ శ్రీ భరత్ లాల్ మీనా మరియు ఛాన్సలర్ డాక్టర్ రూప వాసుదేవన్, కార్యక్రమ విజయంలో చురుకుగా పాల్గొని, తమ వంతు సహకారం అందించిన ఆర్టీఐహెచ్ బృందాన్ని, అధ్యాపకులను, సిబ్బందిని మరియు విద్యార్థులను అభినందించారు.

హెచ్ఎల్‌సీ కాలువలో మునిగి వ్యక్తి మృతి

...రెండు రోజుల అనంతరం కనేకల్ మండలం కనిగిరి సమీపంలో మృతదేహం లభ్యం





డి.హీరేహాళ్, సెప్టెంబర్ 12 సీమవార్త సాయంకాలం : డి.హీరేహాళ్ మండల పరిధిలోని చెర్లోపల్లి గ్రామానికి చెందిన క్రిష్టప్ప (40) అనే వ్యక్తి హెచ్ఎల్‌సీ కాలువలో ప్రమాదవశాత్తు మునిగి మృతి చెందారు.మృతుని భార్య లక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 9న భార్యాభర్తలిద్దరూ చెర్లోపల్లి గ్రామ సమీపంలోని తమ పొలంలో వరి నాట్లు వేశారు. అనంతరం మధ్యాహ్నం సుమారు 12.30 గంటల సమయంలో భోజనం చేసేందుకు ఇంటికి వెళ్లే క్రమంలో క్రిష్టప్ప పొలం వద్ద ఉన్న హెచ్ఎల్‌సీ కాలువలో ఈత కొట్టేందుకు దిగారు. అయితే ఎంతసేపటికీ ఆయన కాలువ నుంచి బయటకు రాకపోవడంతో, ప్రవాహ తీవ్రతకు కొట్టుకుపోతున్నట్లు గుర్తించిన భార్య లక్ష్మి కేకలు వేయగా సమీపంలోని గ్రామస్తులు అక్కడికి చేరుకున్నారు.గ్రామస్తులు కాలువలో గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ క్రిష్టప్ప ఆచూకీ లభించలేదు. ఈ క్రమంలో సెప్టెంబర్ 11న కనేకల్ మండలం కనిగిరి గ్రామ సమీపంలో ఆయన మృతదేహం లభ్యమైంది.ఈ ఘటనపై మృతుని భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు డి.హీరేహాళ్ ఎస్సై గురుప్రసాద్ రెడ్డి కేసు నమోదు చేసి, మృతదేహాన్ని రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించేందుకు పంపించారు.క్రిష్టప్పకు భార్య లక్ష్మితో పాటు ఐదుగురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

-మొదటిపేజీ తరువాయి



కేంద్రంలో, రాష్ట్రంలో మిత్రపక్ష ప్రభుత్వాలు కొలువుదీరిన నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర మంత్రుల మధ్య ఇలాంటి సమావేశాలు జరగడం సాధారణమే. ముఖ్యమంత్రి ఆహ్వానం మేరకు జేపీ నడ్డా ఆయన నివాసానికి వెళ్లారు. అధికారిక కార్యక్రమాల నిమిత్తం రాష్ట్ర పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి, ముఖ్యమంత్రితో భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. అంతకుముందు, విజయవాడలో శనివారం జరిగిన కార్యక్రమంలో జేపీ నడ్డా, చంద్రబాబు కలిసి రాష్ట్రవ్యాప్తంగా రూ. 249 కోట్ల విలువైన 10 క్రిటికల్ కేర్ బ్లాకులు, 12 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లను వర్చువల్‌గా ప్రారంభించారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతోనే ఇలాంటి అభివృద్ధి సాధ్యమని ఈ సందర్భంగా నేతలు స్పష్టం చేశారు.

మట్టి వినాయకున్నే పూజించాలి..!!

-మొదటిపేజీ తరువాయి

నీటి వనరుల కాలుష్యాన్ని నివారించడానికి పర్యావరణ అనుకూలమైన (క్లే) గణేష్ విగ్రహాలను మాత్రమే ఉపయోగించాలన్నారు. సుప్రీంకోర్టు, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలకు అనుగుణంగా విగ్రహాల తయారీ, నిమజ్జన కార్యక్రమం జరగాలని సూచించారు. వినాయక మండపాలకు అనుమతులు జారీ చేసేటప్పుడు మరియు విగ్రహాల ఏర్పాటు సమయంలో కూడా రెవెన్యూ డిపార్ట్‌మెంట్, మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా పంచాయతీ డిపార్ట్‌మెంట్, అగ్నిమాపక శాఖ, విద్యుత్ శాఖ మరియు పోలీసు డిపార్ట్‌మెంట్‌లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి జారీ చేసిన సవరించిన మార్గదర్శకాలను అనుసరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ శ్రీమతి శశికళ, ఏఈఈ కృష్ణా రెడ్డి, కుమారి హరిణి, ఉమా మల్లేశ్వరీ దేవి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే మంత్రం... ఇదే బాబు తంత్రం..,!!

-మొదటిపేజీ తరువాయి

రోడ్డుకు భూమి పూజ నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది అని అదేవిధంగా నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టామని ఇకముందు కూడా చేపట్టి విజయవంతంగా పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుంతకల్లు మండల మరియు పట్టణ కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

మున్సిపల్... ఎన్నికల్లో సత్తా చాటుదాం.

-మొదటిపేజీ తరువాయి

కూటమిలో ఉన్న దృష్ట్యా కొన్ని చోట్ల నాయకులు కొన్ని వార్డులను త్యాగాలు చేయవలసి ఉంటుందని దయచేసి ప్రతి ఒక్కరూ,పార్టీ అధిష్టానానికి అనుగుణంగా పరిటాల శ్రీరామ్ నాయకత్వంలో పనిచేయాలని సూచించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా ప్రతి ఒక్కరూ ప్రజాక్షేత్రంలోనే ఉండాలని ప్రజల అవసరాలను తక్షణమే గుర్తించి పరిష్కరించే విధంగా నాయకులు కార్యకర్తలు ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా తెదేపా నాయకులు వార్డులలో గల నాయకులకు కార్యకర్తలకు సూచించారు.

గొంతు ఎండకుండా... జనానికి "జలం" ఇవ్వాలి..!!

-మొదటిపేజీ తరువాయి

కోసం ట్యాంకర్లు అవసరం ఉంటుందన్నారు. రామగిరి మండలం కొండాపురం, మాదాపురంలో కాస్త నీరు తగ్గిందని.. గంగంపల్లి నుండి సరఫరా చేస్తున్నారన్నారు. సంపుకు కనెక్షన్ ఇవ్వడానికి పైపులు కావాలని, డీప్నింగ్ చేయాలన్నారు. నరసంపల్లి సంపుకు నీరు నింపితే రామగిరి మండలంలోని 12 గ్రామాలు, కనగానపల్లి మండలంలో 22 గ్రామాలకి నీటి సరఫరా చేయవచ్చన్నారు. వీటికి అంచనాలు తయారు చేయవలసిందిగా ఆదేశించారు. ఆత్మకూరు మండలంలోని పంపనూరు తాండాకు సరఫరా చేసే మోటారు కెనాల్ లో ఉందని.. దాని మరమ్మతుకు ఇరిగేషన్ అధికారులతో మాట్లాడాలన్నారు. సత్యసాయి నీటి సరఫరా కొనసాగితే ఆత్మకూరులో ఎటువంటి సమస్యలు ఉండవన్నారు. మరోవైపు నూతన పింఛన్ల కోసం దరఖాస్తుల గురించి కూడా చర్చించారు. పింఛన్ల విషయంలో తహసిల్దార్ కార్యాలయంలో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ఒంటరి మహిళ సర్టిఫికెట్లు, ఇతర ధృవ పత్రాలకు సంతకాలు ఆలస్యం కాకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన అందరూ దరఖాస్తు చేసుకునేలా చూడాలని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు...

భక్తి పేరుతో ప్రజారోగ్యంతో చెలగాటమా?

గంధం పొడి విక్రయాలపై నిషేధం విధించండి - భక్తమండలి డిమాండ్



తాడిపత్రి, సెప్టెంబర్ 12 సీమ వార్త సాయంత్రం : భక్తి పేరుతో ప్రజారోగ్యాన్ని పణంగా పెట్టొద్దని జై శ్రీరామ్ భక్తమండలి అధికారులను డిమాండ్ చేసింది. ఈ నెల 18న తాడిపత్రి పట్టణంలో జరగనున్న సామూహిక వినాయక నిమజ్జనోత్సవాల్లో గంధం పొడి వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని భక్తమండలి అధ్యక్షుడు నిచనమెట్ల రాధాకృష్ణ డిమాండ్ చేశారు. గత రెండు మూడేళ్లుగా గంధం పొడి వినియోగాన్ని అరికట్టాలని తమ మండలి ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేశామని, దాని ఫలితంగా వినియోగం కొంత తగ్గిందన్నారు. అయితే తగ్గడం కాదు.. పూర్తిగా నిషేధించాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. గత ఏడాది తాడిపత్రిలో అంక్షలు విధించినప్పటికీ, కొందరు వ్యాపారులు యాడికి, ఎల్లనూరు కేంద్రాలుగా చేసుకుని గంధం పొడి విక్రయాలు సాగించారని ఆయన ఆరోపించారు. ఈసారి తాడిపత్రిలోనే నిషేధం విధించి చేతులు దులుపుకోవడం కాకుండా, యాడికి, ఎల్లనూరు సహా చుట్టుపక్కల అన్ని మండల కేంద్రాల్లోనూ గంధం పొడి విక్రయాలను అడ్డుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

తాడిపత్రిలో మరో అభివృద్ధి అడుగు

లబ్ధిదారులకు గృహ రుణ పత్రాల పంపిణీ

జేసీ కార్పెంటర్స్ నగర్ ప్రారంభించిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి



తాడిపత్రి, సెప్టెంబర్ 12 సాయంత్రం: తాడిపత్రి నియోజకవర్గంలో మరో అభివృద్ధి అడుగు పడింది. పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మంజూరైన గృహ రుణ మంజూరు పత్రాలను నేడు లబ్ధిదారులకు తాడిపత్రి శాసనసభ్యుడు జేసీ అస్మిత్ రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం తాడిపత్రి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన జేసీ కార్పెంటర్స్ నగర్ ను రిబ్బన్ కట్ చేసి ఎమ్మెల్యే ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి పేదవాడికి సొంత ఇల్లు ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో తాడిపత్రి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి తహసీల్దార్ రవి చంద్ర, హౌసింగ్ శాఖ అధికారులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సీమ వార్త సాయంకాలం
శనివారం 12
సెప్టెంబర్ 2026

చిన్న చేతులు - పెద్ద లక్ష్యం

పర్యావరణహిత వినాయక సంబరం

ఆకట్టుకున్న పెంగ్విన్ పాఠశాల చిన్నారుల కార్యక్రమం

తాడిపత్రి, సెప్టెంబర్ 11 సీమ వార్త సాయంత్రం : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని తాడిపత్రిలోని పెంగ్విన్ మాంటిస్సోరి పాఠశాల విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు తమ వంతుగా వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తాడిపత్రిలోని మౌలానా అబుల్ కలాం ఆజాద్ విగ్రహం సమీపంలో విద్యార్థులు స్వయంగా మట్టితో తయారు చేసిన సుమారు 50 మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి కాలుష్యం ఏర్పడుతుందని, వాటిలో ఉపయోగించే రసాయన రంగులు జలచరాలకు, పర్యావరణానికి తీవ్ర హాని కలిగిస్తాయని ప్రజలకు అవగాహన కల్పించారు. మట్టి విగ్రహాలు నీటిలో సులభంగా కరిగిపోయి పర్యావరణానికి మేలు చేస్తాయని వివరించారు. 'మట్టి వినాయకుడు -- పర్యావరణానికి మేలు' అనే సందేశంతో విద్యార్థులు నినాదాల ద్వారా ప్రచారం నిర్వహించారు. చిన్న వయస్సులోనే విద్యార్థులు ఇలాంటి సామాజిక బాధ్యత చూపడం అభినందనీయమని స్థానిక ప్రజలు కొనియాడారు. పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ.. విద్యార్థుల్లో చదువుతో పాటు సామాజిక బాధ్యత, పర్యావరణంపై ప్రేమను పెంపొందించడమే తమ లక్ష్యమని తెలిపారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను మరింతగా నిర్వహిస్తామని పాఠశాల ప్రధానాచార్యులు డా. జిలాన్ భాష, నిర్వహణాధికారి హరి నానుబాల తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు మట్టి వినాయక విగ్రహాలను స్వీకరించి, పర్యావరణహితమైన వినాయక చవితిని జరుపుకోవాలని ప్రతిజ్ఞ చేశారు.



కార్మికుల హక్కుల కై...అక్టోబర్ 8న హలో కలెక్టరేట్

.....మహా ధర్నాను జయప్రదం చేయండి...

వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వి. నరసింహారావు పిలుపు.

గోరంట్ల సెప్టెంబర్ 12 సీమ వార్త సాయంత్రం. జిల్లా కమిటీ సమావేశం శనివారం గోరంట్ల మండల కేంద్రంలో సిఐటియు ఆఫీసు నందు అంకె ముత్యాల అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాబ్జాన్, సాంబశివ ,జిల్లా నాయకులు కొండా వెంకటేష్, ముజీబ్, మహబూబ్ బాషా ,బావయ్య, నాగభూషణ ,మహమ్మద్ తదితరులు హాజరయ్యారుఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తూ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న లక్షలాది మంది కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదు. కార్మికులకు ప్రమాద బీమా, ఆరోగ్య భద్రత, ఆర్థిక సహాయం, పిల్లల విద్య, వివాహ సహాయం, ప్రసూతి ప్రయోజనాలు తదితర సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 8వ తేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహించనున్నాము.భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం చట్టబద్ధంగా అందాల్సిన సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలి. ప్రమాదాల్లో మరణించిన లేదా శాశ్వతంగా అంగవైకల్యానికి గురైన కార్మికుల కుటుంబాలకు తగిన పరిహారం అందించాలి. పెండింగ్‌లో ఉన్న సంక్షేమ పథకాల దరఖాస్తులను వెంటనే పరిష్కరించి, అర్హులైన ప్రతి కార్మికుడికి ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలి.

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ఈ పోరాటాన్ని విజయవంతం చేయడానికి భవన నిర్మాణ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం పిలుపునిస్తోంది.

"కార్మికుల హక్కులు సాధించే వరకు పోరాటం ఆగదు!"

"భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేయాలి!"

"ప్రమాద బీమా సహా అన్ని సంక్షేమ ప్రయోజనాలు కార్మికులకు అందించాలని,

ధర్నాను జయప్రదం చేయాలని కోరారు.



ఎట్టకేలకు కదిలిన అధికార యంత్రాంగం

వినాయక మండప నిర్వాహకులతో సమావేశం

తాడిపత్రి, సెప్టెంబర్ 12 సీమ వార్త సాయంత్రం: 'సాయంకాలం పత్రిక లో ప్రచురితమైన కథనానికి అధికార యంత్రాంగం తక్షణమే స్పందించింది. వినాయక ఉత్సవాలకు సమయం దగ్గరపడుతున్నా మండప నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేయలేదంటూ సెప్టెంబర్ 11న 'సాయంకాలం వార్త'లో ప్రచురించిన కథనానికి స్పందనగా ఈరోజు మధ్యాహ్నం తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ రవి చంద్ర, మున్సిపల్ కమిషనర్ శివరామ కృష్ణ, టౌన్ సీఐ ఆరోహన్ రావు, రూరల్ ఎస్ఐ విజయ్ కుమార్, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రతా చర్యలు, పాటించాల్సిన నిబంధనలపై అధికారులు నిర్వాహకులకు దిశానిర్దేశం చేశారు. ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు, అగ్నిమాపక పరికరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని, డీజే సౌండ్ విషయంలో నిబంధనలు పాటించాలని సూచించారు. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలని అధికారులు ఆదేశించారు. ప్రజా సమస్యలను ప్రశ్నిస్తే అధికార యంత్రాంగం స్పందించాల్సిందేనని మరోసారి రుజువైంది. తమ కథనానికి సత్వరమే స్పందించి చర్యలు తీసుకున్న అధికారులకు 'సాయంకాలం వార్త' అభినందనలు తెలియజేస్తోంది.

సాయంకాలం వార్త ఎఫెక్ట్..!



వైసీపీకి షాక్.. టీడీపీలోకి 100 మంది చేరిక

అగళి మండలం హళ్లికేరా గ్రామంలో టీడీపీలోకి భారీ చేరికలు.

మడకశిర సెప్టెంబర్ 12 సీమ వార్త సాయంత్రం. నియోజకవర్గం పరిధిలోని అగళి మండలం హళ్లికేరా గ్రామంలో వైఎస్సార్‌సీపీకి చెందిన మాజీ ఎంపీటీసీ ద్యావమ్మతో పాటు సుమారు 100 మంది వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీలో శనివారం చేరారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో వీరంతా టీడీపీ కండువాలు కప్పుకుని పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా గుండుమల తిప్పేస్వామి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా టీడీపీలోకి ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వ పాలన, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పెద్ద సంఖ్యలో ప్రజలు టీడీపీ వైపు వస్తున్నారని ఆయన అన్నారు. గ్రామస్థాయిలో టీడీపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ తిప్పేస్వామి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కెంచు యాదవ్, క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్, యూనిట్ ఇంచార్జ్ శివన్న, ముత్తేపల్లి మూర్తి, అల్లికిరా విశ్రాంత విద్యుత్ ఉద్యోగి నాగరాజు, మాజీ ఎంపీపీ నరసింహప్ప తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ దాన ప్రతి పాడి రైతుకు అందించాలి.

ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యోగానంద్ .

మడకశిర సెప్టెంబర్ 12 సీమ వార్త సాయంత్రం మండలం నందు పశు వైద్యశాల యందు పంపిణీ చేస్తున్న దాన ప్రతి ఒక్క పాడి రైతుకు అందించాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యోగానంద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని గ్రామాలలో రైతులు తెలియకపోవడంతో ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ దానను పొందలేకపోతున్నారనీ ప్రతి గ్రామ పంచాయతీలోనూ వెటర్నరీ వైద్యులు ప్రతి ఒక్కరికి ఈ విషయం ప్రచారం చేయాలి అని, అంతేకాకుండా సబ్సిడీలో సైలెజ్ గడ్డిని కూడా ప్రభుత్వం వెంటనే తెప్పించి సబ్సిడీతో అందించాలని రైతులందరూ కోరడం జరిగింది. ఎల్ ని నో ప్రభావంతో వర్షపాతం తక్కువ వర్షం పడటం వలన గడ్డికొరత చాలా ఎక్కువగా ఉన్నది అందువలన వెంటనే ప్రభుత్వం గడ్డి కేంద్రాలను ఏర్పాటు చేయాలి నీటి తొట్టిలను ఏర్పాటు చేయాలి పశువులు గొర్రెలు మేకలు కు ఎండ వేడి తీవ్రంగా ఉన్నందున గ్రామాల్లో మెడికల్ క్యాంపులో ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరడమైనది .ఈ కార్యక్రమంలో రైతు సంఘం సభ్యులు నర సే గౌడు రైతులు పాల్గొనడం జరిగింది



ఆశా కార్యకర్త పోస్టుకు.. 19 వ తేదీ లాస్ట్ డేట్.



గోరంట్ల సెప్టెంబర్ 12 సీమ వార్త సాయంత్రం. గోరంట్ల పట్టణంలోని నాలుగవ సచివాలయ పరిధిలో కాళీ వదిన ఆశ వర్కర్ పోస్టుకు ఈనెల 19 లోపు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని డాక్టర్ వాసు, వెంకటేశ్వరరావు లు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి పర్యవేక్షణలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి కాళీ పడ్డ ఆశ వర్కర్ పోస్టు గురించి వివరించారు. ఈనెల 19 లోపు అర్హులైన మహిళలు దరఖాస్తులు చేసుకోవాలని ఇటీవల నోటిఫికేషన్ విడుదలైందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ కళ, రహీన, శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

రామలయానికి...

మంజుల ట్రస్ట్ రూ, 10 వేల సాయం.



గోరంట్ల సెప్టెంబర్ 12 సీమ వార్త సాయంత్రం. గోరంట్ల మండలం కొండాపురం పంచాయతీ రాంపురం గ్రామం లో ఉండు రామస్వామి దేవాలయం కోసం మంజుల ఉమెన్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ మంజులమ్మ కుమారుడు డాక్టర్ శ్రావణ్ కుమార్ 10 వేల రూపాయలు విరాళము అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాంపురం గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు

అభినందన సభకు తరలి వెళ్ళిన నాయకులు



మడకశిర సెప్టెంబర్ 12 సీమ వార్త సాయంకాలం విజయవాడ నగరం తుమ్మల పల్లి కళా క్షేత్రము నందు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా నిర్వహించిన 2025-2026 విద్యా సంవత్సరం 10 వ తరగతి లో రాష్ట్ర స్థాయి జిల్లా స్థాయి టాపర్స్ రాష్ట్ర స్థాయి మాదిగ విద్యార్థుల అభినందన సభ పాల్గొన్న శ్రీ సత్య సాయి జిల్లా జాతీయ రాష్ట్ర స్థాయి మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు.

వినాయక విగ్రహ ఏర్పాటుకు...సుబ్బారెడ్డి సాయం.



గోరంట్ల సెప్టెంబర్ 12 సీమ వార్త సాయంత్రం. వినాయక చవితి పండుగ పురస్కరించుకొని మండలంలోని గడ్డం తాండ లో నూతనంగా ఏర్పాటు చేయబోతున్న వినాయక విగ్రహ కార్యక్రమాలకు తన వంతు సాయంగా గ్రామస్తుల కోరిక మేరకు తెలుగుదేశం పార్టీ మండల సీనియర్ నాయకులు, ఎన్జీవో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు జవుకులదిన్నె సుబ్బారెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని తన నివాసంలో వేడుకల నిర్వాహకులు టిడిపి నేత షణ్ముఖ నాయక్, లక్ష్మీ రామ్ నాయక్ తదితరుల చేతికి సుబ్బారెడ్డి పదివేల నగదును అందజేసి తన మానవత్వాన్ని తనలోని దైవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

గొల్లహట్టి పేరును," కృష్ణానగర్ " గా నామకరణం చేసి రిబ్బన్ కట్ చేసిన మాజీ ఎమ్మెల్సీ గుండముల తిప్పేస్వామి

మడకశిర సెప్టెంబర్ 12సీమ వార్త సాయంకాలం నియోజకవర్గ పరిధిలోని అగళి మండలం హళ్లికేర గ్రామపంచాయతీ ఆర్, గొల్ల హట్టి అనే పేరును ఆ గ్రామస్తులు వద్దు అనుకోని కొత్తగా కృష్ణానగర్ అని నామకరణం చేసుకొని శనివారం రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చేత మీదుగా రిబ్బన్ కట్ చేసి కృష్ణ నగర్ గా పేరును గ్రామ ప్రజలు నిర్ణయించుకున్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881